وَيَمْنَعُونَ الْمَاعُونَ ۝٧

7. మరియు ఎవరైతే (ప్రజలకు) సామాన్య ఉపకారం చేయటానికి కూడా నిరాకరిస్తారో![1]

## سُورَةُ الكَوْثَر

## 108. సూరహ్ అల్-కౌస'ర్

అల్-కౌస'ర్: అంటే అధికం, Good in Abundance, పుష్కలత్వం, సమృద్ధి. ఈ సూరహ్ మరొక పేరు సూరహ్ అన్-నహ్ర్. చాలామంది ఇది మొదటి మక్కా కాలపు సూరహ్ అని అంటారు. దీనిపేరు మొదటి ఆయత్ నుండి తీసుకోబడింది. ఇందులో 3 ఆయతులు ఉన్నాయి.

بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

إِنَّا أَعْطَيْنَاكَ الْكَوْثَرَ ۝١

1. (ఓ ము'హమ్మద్!) నిశ్చయంగా, మేము నీకు కౌస'ర్[2] ప్రసాదించాము.

فَصَلِّ لِرَبِّكَ وَانْحَرْ ۝٢

2. కనుక, నీవు నీ ప్రభువు కొరకే నమా'జ్ చెయ్యి మరియు బలి (ఖుర్బానీ) కూడా (ఆయన కొరకే) ఇవ్వు![3]

إِنَّ شَانِئَكَ هُوَ الْأَبْتَرُ ۝٣

3. నిశ్చయంగా నీ శత్రువు, వాడే! వేరు తెగినవాడిగా (వారసుడూ, పేరూ లేకుండా) అయిపోతాడు.[4]

---

1. మ'అనున్: అంటే కొద్దిపాటి సామాన్య చిన్న చిన్న సహాయాలు. ఇంట్లోవాడే వస్తువులను ఒకరి కొకరు ఇచ్చుకోవటం. చిన్న చిన్న సహాయాలు చేసుకోవటం.
2. కౌస'రున్: అంటే అధికం. ఇబ్నె-కసీ'ర్ ఇక్కడ: 'ఖైరున్ కసీ'రున్ - అత్యధికమైన మేలు - అనే అర్థానికి ప్రాధాన్యత నిచ్చారు. 'స'హీ'హ్ 'హదీస్'లో - కౌస'ర్ - అనేది స్వర్గంలో దైవప్రవక్తకు ప్రసాదించబడే ఒక సెలయేరు, అని చెప్పబడింది. మరి కొందరు అదొక సరోవరం అన్నారు. 'ఖైరున్ కసీ'రున్ అనేపదం వీటన్నిటినీ సూచిస్తుందని ఇబ్నె- కసీ'ర్ అంటారు.
3. నమా'జ్ మరియు బలి (ఖుర్బానీ) ఆ ఒకేఒక్క ఆరాధ్యుడు అల్లాహ్ (సు.తా.) కొరకే చేయాలి. నహ్ర్ - అంటే ఒంటె మెడలో కత్తి పొడిచి దాని రక్తనాళం కోయటం. వేరే పశువులను భూమి మీద పడవేసి వాటి మెడ రక్తనాళాలను కోస్తారు. దీనిని - జిబ్'హా - అంటారు. ఇక్కడ నహ్ర్, బలి (ఖుర్బాని) అంటే 'హజ్జ్ లేక 'ఈద్-అజ్హా సందర్భంగా లేక సదఖ - దానం - కొరకు చేసే జిబ్'హాలు కూడా.
4. అబ్'తరు: అంటే, వారసుడు లేకుండా మరియు పేరు ప్రతిష్ఠలు లేకుండా అయిపోవటం. అతని వెంటనే అతని వంశం అంతమవటం లేక అతని పేరు తీసుకొనేవాడు ఎవ్వడూ లేకపోవటం. దైవప్రవక్త ('స'అస)కు మగ సంతానం బ్రతికి లేనందుకు అతని ('స'అస) విరోధులు అతనిని ('స'అసను) అబ్'తర్ అని ఎత్తి పొడిచేవారు. అప్పుడు అల్లాహ్ (సు.తా.) ఈ ఆయత్ అవతరింపజేశాడు. మరియు అది నిజమని నిరూపించాడు.